బలవంతుడు దాడి చేసినప్పుడు , మనము ఎదురు తిరగలేని పరిస్థితి ఉన్నప్పుడు "సంధి" చేసుకోమని పెద్దవాళ్ళు చెప్పటం కద్దు.
మరి ఈ "సంధి" ఎన్ని రకాలు, వాటి విశేష వివరాలు ఇదిగో ఇక్కడ పొందుపరచాను.

ఎక్కడన్నా తప్పులు కనపడితే సరిదిద్దమని విన్నపము.

మొదటగా సంధి రకాలు పదహారు. అవి

- కపాలము
- ఉపహారము
- సంతానము
- సంగతము
- ఉపన్యాసము
- ప్రతీకారము
- సంయోగము
- పురుషాంతరము
- అదృష్టనరము
- ఆదిష్టము
- ఉదాహృతము
- ఉపగ్రహము
- పరిక్రియము
- ఉచ్ఛిన్నము
- పరభూషణము
- స్కంధోపనేయము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**కపాల సంధి**: సమానమైన తాహతు కలవారు చేసుకునేది కపాల సంధి

**ఉపహారం సంధి**: ధనం ఒసగి కూర్చుకునే సంధి ఉపహారం అనబడుతుంది

**సంతాన సంధి**: కుమార్తెలను ఒసగి చేసుకునే సంధిని సంతాన సంధి అంటారు

**సంగత సంధి**: సత్పురుషులతో స్నేహపూర్వకంగా చేసుకునేది సంగత సంధి

**ఉపన్యాస సంధి**: తన కార్య సిద్ధి కోసం చేసుకునే సంధి ఉపన్యాస సంధి

**ప్రతీకార సంధి**: నేను ఇతనికి పూర్వం ఉపకారం చేసాను. ఇతను మళ్ళీ మనకి ఎప్పుడన్న ఉపయోగపడతాడు అని చేసుకునే సంధి ప్రతీకార సంధి.

**సంయోగ సంధి**: ఏక ప్రయోజనము గల క్రియని ఉద్దేశించి చేసుకునే సంధి సంయోగ సంధి

**పురుషాంతర సంధి**: మన దగ్గర ఉన్న వీరుల వల్ల మనము ఇది సాధించగలము అని ఒక పణము నిర్దేశించుకుని చేసుకునే సంధి పురుషాంతర సంధి

**అదృష్ట నరము**: నీ ఒక్కడి చేతే ఆ పని సాధింపబడగలదు అని శత్రువు అడిగి చేసుకునే సంధి అదృష్ట నర సంధి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆదిష్ట సంధి: తనకి ఉన్న భూమిలో కొంత భాగం పణంగా ఇచ్చి చేసుకునే సంధి ఆదిష్ట సంధి

ఉదావృతం సంధి: తన స్వంత సైన్య బలంచే చేసుకున్న సంధి ఉదావృత సంధి

ఉపగ్రహ సంధి: ప్రాణ రక్షణ కోరి, సర్వస్వము శత్రువుకి ఇచ్చి చేసుకునే సంధి ఉపగ్రహ సంధి

పరిక్రియ సంధి: తనకు ఉన్న కోశంలో ఒక భాగం గాని, అర్ధ భాగం గాని, మొత్తం కోశంగాని శిష్ట రక్షణకి చేసుకునే సంధి పరిక్రియ సంధి.

ఉచ్చిన్న సంధి: సారవంత ములయిన పొలములు శత్రువుకి ఒసగి చేసుకునే సంధి ఉచ్చిన్న సంధి

పరభూషణ సంధి: భూమిలో పండే పంట అంతా శత్రువుకి ఒసగి చేసుకునే సంధి పరభూషణ సంధి

స్కంధోపనేయ సంధి: ఫలించిన దానిలో భాగ మిచ్చి చేసుకునే సంధి స్కంధోపనేయ సంధి

చివరగా ఒక మాట, మా అమ్మమ్మగారు కాశీభట్ల కమలమ్మ గారు ఎప్పుడూ ఒక మాట అనేవారు..నా మనస్సులో బాగా నాటుకుపోయిన మాట అది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సందర్భం వచ్చింది కదా అని చెప్తున్నాను. ఆవిడ " ఒరేయ్ మనవడా ! ఒక మనిషికి మిత్రుడు , శత్రువు ఉన్నాడు అనే మాట ఎప్పుడూ అల్పుల నోటినుంచి వచ్చే మాట. అలాంటి వారిని ఎప్పుడూ నమ్మకు. పండితులు, సంస్కారం ఉన్న వాళ్ళకి మిత్రులు, శత్రువులు అంటూ ఉండరు. మంచివారికి ప్రపంచంలో ప్రతి మనిషి తన కుటుంబ సభ్యుడుగానే కనిపిస్తాడు. ఇక నువ్వే నిశ్చయించుకో నీ జీవితంలో ఎలా ఉండాలనుకుంటావో" అని అనేవారు.

ఆవిడ ఇప్పుడు మా మధ్యలో లేకపోయినా ఆవిడ మాటలు ఎప్పుడూ నా చెవిలో వినపడుతూనే ఉంటాయి.

అత్యద్భుతమయిన ప్రేమ, ఆప్యాయత, మంచి - పంచిన ఆవిడ పాదాలకి హృదయపూర్వక నమస్కారాలు చేస్తూ, ఆ పైలోకాల నుండి ఆవిడ ఎల్లప్పుడూ మమ్మల్ని ఆశీర్వదిస్తూ ఉండాలి అని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

వంశీ

**Keywords: sandhi Sastram, kapala sandhi, kapAlamu UpahAramu, santAnamu, sangatamu, upanyAsamu, pratIkaaramu, samyOgamu, purushAtaramu, adRshTa naramu, AdishTamu, udAhRtamu, upagrahamu, parikriyamu, uchchinnamu, parabhooshaNamu, skandhOpanEyamu, telugu lo sandhi prakriya**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com